# వేగంగా ధాన్యం కొనుగోళ్లు

- అన్నిగ్రామాల్లో కేంద్రాల ఏర్పాటు
- ఇబ్బందుల్లేకుండా కొనుగోలు

కడెం, డిసెంబర్ 4 : రైతులు వానకాలం పండించిన వరిధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఆయా సంఘాల ద్వారా గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ వానకాలం పంటకు సంబంధించి ఏ గ్రామానికి చెందిన రైతులు ఆ గ్రామంలోనే పంట ఉత్పత్తులను అమ్ముకునేలా అన్ని గ్రామాలతో పాటు, అను బంధ గ్రామాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామ సమీపంలో పంట కల్లాలను ఏర్పాటు చేసి, వరికి మంచి మద్దతు ధరలతో కొనుగోళ్లు చేపడుతున్నారు. అయితే కడెం, దస్తురాబాద్ మండలాల్లో ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీలతో పాటు, అనుబంధ గ్రామాల్లో సైతం ఈ



ధాన్యం బస్తాలను తూకం వేస్తున్న కూలీలు

కేంద్రాల నిర్వహణ కొనసాగుతుంది. అయితే ఏ గ్రేడ్ రకానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధరను నిర్ణయించారు. కాగా, కడెం, దస్తురాబాద్ మండలాల పరిధిలో మొత్తం 42 కేంద్రాలను ఏర్పాటు చేసి, కొనుగోళ్లు చేపడుతున్నట్లు వారు తెలిపారు.



కేంద్రంలో నిల్వ పోసి ఉంచిన ధాన్యం

### నాలుగు సంఘూల ఆధ్వర్యంలో..

కడెం, దస్తురాబాద్ మండలాల్లోని నాలుగు సంఘూల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో కడెం మండలం లింగాపూర్, కొండుకూర్, చిట్యాల్, పెద్దూర్, ధర్మాజిపేట, ఎలగడప, లక్ష్మీసాగర్, కొత్తమద్దిపడగ, పెర్కపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేశారు. దస్తురాబాద్ మండలంలో చెన్నూర్, భూత్కూర్, దేవునిగూడెం, మున్యాల్ (జీ), గోండుగూడ (జీ), రేవోజిపేట, కొత్త పెద్దూర్, మున్యాల్ గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అలాగే జీసీసీ ఆధ్వర్యంలో కడెం మండలం



ధర్మాజిపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

పెద్దబెల్లాల్, అల్లంపల్లి గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేయగా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో చిన్న బెల్లాల్, మాసాయిపేట, సారంగాపూర్, ఉడుంపూర్, దస్తురాబాద్ మండలంలోని దస్తురాబాద్‌తో పాటు, పెర్కపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో కడెం మండలం అంబారిపేట, పాతమద్దిపడగ, గంగాపూర్, అల్లంపల్లి, గంగాపూర్-1, లక్ష్మీపూర్, నవాబు పేట, పాండ్వాపూర్, నచ్చన్ఎల్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో దస్తురాబాద్ మండలంలో ఆకొండపేట, బుట్టా పూర్, దస్తురాబాద్, ఎర్రగుంట, మున్యాల్, మున్యాల్ తండా, రాంపూర్ గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయా సంఘూల అధికారులు, నిర్వాహకులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపడుతున్నారు. రైతులకు అవసరమైన గన్నీ బ్యాగులు, కొనుగోళ్ల అనంతరం లారీలను కేంద్రాలను తెప్పించి ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు. మిచౌంగ్ తుఫాన్ వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని తరలించేలా కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటికే అయా గ్రామాల్లో 50 శాతానికి పూర్తికాగా, ఆలస్యంగా వేసిన పంటలను కొసేందుకు రైతులు హార్వెస్టర్ల కోసం వేచి చూస్తున్నారు. తుఫాన్‌తో పండించిన పంటకు నష్టం జరుగకుండా కేంద్రాల్లో పోసిన పంటలకు టార్ఫలిన్ కవర్లు కప్పుతూ రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

### తుఫాన్ ప్రభావంతో రైతుల్లో ఆందోళన



రెండు, మూడు రోజులుగా వస్తున్న మబ్బుల వల్ల తుఫాన్ ఎఫెక్ట్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి కోతలు మరింత వేగవంతం చేశారు. అయితే ధాన్యం కేంద్రాల్లో ఇప్పటికే నిల్వ ఉంచిన ధాన్యాన్ని అధికారులు, నిర్వాహకులు మరింత వేగంగా కాంట చేసి, మిల్లులకు తరలించాలి. అదనంగా వస్తున్న ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా కొనుగోళ్లు చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

- తిరుపతిరెడ్డి, రైతు, కొండుకూర్(కడెం)

## కమ్ముకుంటున్న మబ్బులు : ఆందోళనలో రైతులు



కోతకు సిద్ధంగా ఉన్న వరి

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 4 : తుఫాను ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. సోమవారం ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నాయి. వరి కోయడానికి సిద్ధంగా ఉన్న వర్షం కురుస్తదన్న భయంతో కోత వాయిదా వేసుకున్నారు. కోత మొదలు పెట్టిన తర్వాత వర్షం కురుస్తే ధాన్యం తడిసి నష్టం చేకూరు తుందని రైతులు ఆందోళనతో ఉన్నారు. అదే విధంగా కొనుగోల్లు కేంద్రాలలో తూకానికి తెచ్చిన వరి ధాన్యాన్ని నిలిపివేశారు. ఎండ లేకపోవడం, తేమ శాతం ఎక్కువగా ఉండడంతో తూకానికి అంతరాయం ఏర్పడింది. వర్షానికి తడవకుండా రైతులు కుప్పలుగా పోసిన వడ్లపై టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచారు. మూడు రోజులు వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ సూచనలతో రైతుల ఆందోళన చెందుతున్నారు. ఒక వేళ వర్షం కురుస్తే భూమి తడిసిపోయి హర్వేస్టర్‌లు నడవని పరిస్థితి ఏర్పడుతుందని, వరి కోయడానికి మరో వారం రోజులు ఆగాల్సి వస్తదని రైతులు పేర్కొంటున్నారు. తుఫాను ప్రభావం అంతగా లేకపోయినా, చెదురు ముదురు వర్షాలు కురిసిన ఇబ్బందు ఎదురవుతాయని వారు అంటున్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ దేవ్

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కడెం, డిసెంబర్ 4 : సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ దేవ్ పేర్కొన్నారు. మండలంలోని అంబారిపేట గ్రామంలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు, మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు. తరలించే ప్రైవేట్ వాహనదారులు యూనిఫాం ధరించడంతో పాటు, పరిమితికి మించి ఎక్కించుకోవద్దని సూచించారు. అలాగే అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని, ఫోన్‌కు వచ్చిన ఓటీపీలను షేర్ చేయవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం..

- జాన్సన్‌నాయక్

కడెం, డిసెంబర్ 4 : రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్‌నాయక్ పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆధైర్యపడొద్దన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తామని, ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి నిత్యం సేవలందిస్తానని చెప్పారు. నిరంతరం పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఓటమితో కుంగిపోనని, ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన నియోజకవర్గ ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు.

### అయ్యప్పకు ప్రత్యేక పూజలు

ఖానాపూర్, రూరల్, డిసెంబర్ 4 : ఖానాపూర్‌లోని అయ్యప్ప ఆలయంతో పాటు పలు ప్రాంతాల్లో సోమవారం అయ్యప్ప భక్తులు పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పాటలు పాడుతూ భజన చేశారు. స్వాములు నియమ నిష్టలతో అయ్యప్పను పూజించారు. ఈ కార్యక్రమంలో పిసర రాంచందర్, సిర్ర గణేశ్, తుమ్మనపెల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు,

## ఆలయాల్లో పూజలు

దస్తురాబాద్, డిసెంబర్ 4 : మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయం, గొడిసెర్యాల రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు రాజేశ్ పంతులు, లక్ష్మణా స్వామి స్వామి వారికి అభిషేకం చేశారు. జిల్లా నుంచే కాకుండా పక్కా జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

బోథ్, డిసెంబర్ 4 : పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాయింట్ డైరెక్టర్ సరోజినీ పేర్కొన్నారు. సోమవారం బోథ్ ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో పలు సూచనలు చేశారు. ఆదర్శ పాఠ శాల ప్రిన్సిపాల్ ఉమేశ్, బంగారుగూడ ప్రిన్సిపాల్ సుధారాణి, కుంటాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, నార్నూర్ ప్రిన్సిపాల్ చిన్నప రెడ్డి, జైనథ్ ప్రిన్సిపాల్ జావీద్ ఉన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ సరోజినీ

## తర్లపాడు చౌరస్తాలో పోలీసుల తనిఖీలు

ఖానాపూర్, రూరల్, డిసెంబర్ 4 : ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో చౌరస్తా వద్ద సోమవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. రోడ్డు వెంట వెళ్లే వాహనాలను తనిఖీలు చేస్తూ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. వాహనాలను పరిమితి వేగంతో నడపాలని లేకపోతే ప్రమాదాలు జరుగుతా యని ప్రయాణికులకు ఎస్ఐ లింబాద్రి సూచించారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.




తర్లపాడు గ్రామంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు